144) భూపాళం

ప॥ అప్పుడు చూచేదివో అధికుల నధముల । తప్పక యెచ్చరి యిదే తలచవో మనసా ॥

చ॥ కొండలవంటిపనుల కోరి ముంచుకుంటే నూర- । కుండి కికొననివాడే యోగీంద్రుడు ।
నిండినకోపములకు నెపములు గలిగితే । దండితో గలగనియాతడే ధీరుడు ॥

చ॥ సూదులవంటిమాటలు సొరిది జెవి సోకితే । వాదులువెట్టుకొననివాడే దేవుడు ।
పాదుకొన్నసంసారబంధము నోరూరించితే । ఆదిగొని మత్తుడు గానట్టివాడే పుణ్యుడు ॥

చ॥ గాలాలవంటియాసల కడు దగిలి తీసితే । తాలిమితో గదలనాతడే ఘనుడు ।
మేలిమి శ్రీవేంకటేశుమీద భారము వేసుక । వీలక తనలో విఱ్ఱవీగువాడే నిత్యుడు ॥